పులి వస్తే మేక

దీపావళి కథలపోటీలో బహుమతి పొందిన కథ

ఆ ఎస్టేట్ పేరు చెబితే ఆ ఏరియా వారికి హడలు. ఎడ్లమీద కూర్చొని టాప్ గేరీలో వస్తుంటు ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చిప్ ఆ స్టేషన్ ఏరియాలో అతడిని చాటుగాపిలిచేపేరు టైగర్. పెద్ద ఉళ్ళద్దాలతో. బౌదు మీసాలతో, కాకి డ్రస్సును టక్ చేసుకొని హుందాగా నడిచే ఆ పెద్దమనిషి నిజంగా టైగరు లాగే వుంటాడు. (సివిల్ డ్రస్సులో వున్నప్పుడు ఒంటిమీద చారల చొక్కావున్నా, నాలుగు కాళ్లుమాత్రం లేవులెండి.)

'ఉం.. కొడకా' అని తిడుతూ నేరస్తుల వీపుల మీద బూట్ కాళ్లతో తంతూ వాళ్ల చేత నిజం చెప్పించేటప్పుడు వారి పాలిట పులే వాడు, యముడు కూడా. అతడెక్కడ పనిచేస్తే అక్కడ దొంగతనాలు ఎక్కువగా జరగనని ప్రతిలి నేరస్తులకే కాదు, మంచి వారికి కూడా చాలా కఠినంగా కనుపిస్తాడు. చాలా దురుసుగా ప్రవర్తిస్తాడు. తన సబార్డినేట్సును గడ్డిపోచలా చూస్తాడు. అతడంటే అందరికీ హడలే చాలా మాటుగా అతడినందరూ తిట్టుకుంటారు.

ఒక యువ కేరక్టర్ లోనికి వెళ్దాం: రక్షక భటులను భక్షక భటులని పిలిస్తే బాగుంటుందని పించే యీ రోజుల్లో నన్న కొద్దిపాటి నిజాయితీపరుల్లో అతడొకడని చెప్పుకొన్నారు. అంచేతనేగా మోలు ప్రమోషన్ చాలా లేటుగా (అంటె రిటైర్ కావడానికి ఏడాది మాత్రం వుండగా) వచ్చింది. నీ వంటి ప్రబుద్ధ నేర్వినివాడు యిక్కడెక్కడా ఖండడానికి వీలేదంటూ దండకారణ్యానికి విసిరికొట్టేరు. తా నక్కడ పని చేయబోయేది కొద్ది రోజులు మాత్రమే. ఆ కొద్ది రోజుల కోసం కుటుంబాన్నంతా తీసుకు రావడం వారితో పాటు సామాన్లన్నీ మోసుకు రావడం యిష్టం లేక, తా నొక్కడే కొద్దిపాటి వస్తువులతో వచ్చిచేరేడు. ఈ కొద్ది రోజులకు అధికారుల కాళ్ళెందుకు పట్టుకోవాలని ట్రాన్స్ఫర్‌కు ప్రయత్నించకుండా విసిరేసిన ఏరియాలోనే విహరిస్తున్నాడు.

* * *

స్టేషన్ ప్రశాంతంగా వుంది. గేటు దగ్గర గిరీశం కుక్కిపాట్లు పడుతున్నాడు. తన సింహాసనం మీద కూర్చొని విదురుగా కనుపిస్తున్న విత్తు కొండల వైపు చూస్తున్నాడు టైగర్ గజపతి. రెండు కొండలు వాటి నడుమ చిన్న లోయ. చెట్లతో గుబురుగా వుంది ఏటవాలు ప్రాంతంలో కొంత భాగం చదును చేసి మొక్కజొన్న నాటేరు. ఏపుగా పెరిగింది చేను. లోయలో నుండి నీటి ప్రవాహం. ప్రకృతి కనుల కింపుగా వుంది.

గజపతి ఆలోచనలో పడ్డాడు. తాను ఆ స్టేషన్‌కు వచ్చి ఆరు నెలలు కావస్తుంది. రెండు నెలల నుండి ఏలాంటి గొడవలూ లేవు. కాని రాత్రి మాత్రం జరిగింది దొంగతనం. ఐదుతులాల బంగారం, రెండొందల నగదు పోయాయి ఆ వూరి షాహూకారు యింట. ఇంటాయన కుటుంబంతో సహా చుట్టరికానికి వెళ్ళిన అదును చూచుకొని, ప్రహరీ దూకి వెనుక తలుపులు విరగ్గొట్టి యింట్లోనికి ప్రవేశించేడు దొంగ. తెల్లవారిన తర్వాత విరిగిన తలుపులు చూచిన వారు పోలీసు రిపోర్టు యిచ్చేరు. విషయం షాహూకారుకు చేరవేసేరు. అతడు లబోదిబో మంటూ వూరు చేరుకున్నాడు.

అదే సమస్య గజపతి మెదడును కొట్టుక్కు తింటుంది. నేరస్తులను పట్టుకొని గట్టిగా శిక్షించకపోతే దొంగతనాలు ప్రబలిపోవచ్చు. ఆ ప్రగతంలోనే ఉదయం

నుండి తిరిగి తిరిగి అలసిపోయాడు. జనాను ఎంతా వూగిమీద పడ్డారు.

"ఒరేయ్ గిరీ" పిలిచాడు గజపతి నిద్రా నందం పొందుతున్న గిరీశం బదులు పలకలేదు.

"ఒరేయ్ గాడిదా?" గర్జించేడు.

"యస్సార్" తడబడుతూ సెల్యూట్ కొట్టి అటెన్షన్‌లో నిలబడ్డాడు గిరీశం.

"కునుకు తీస్తున్నావా?"

"యస్సార్.. లే... లేదుసార్."

"మరేం చేస్తున్నావు?"

"మరే... మరే... రాత్రంతా నిద్ర లేదుసార్."

"వుద్ధరించేవు."

"యస్సార్."

"నువ్వే వుద్ధరించేవా?"

"లే... లేదుసార్."

"నువ్వీ వూరికొచ్చి విన్నెన్లైంగా?"

"మూడు సర్!"

తల వంకించేడు గజపతి "ఈ మూడు సంవత్సరాలలో విన్ని దొంగతనాలు జరిగినై?" ప్రశ్నించేడు.

"ఏమోసార్"

"యూ రాస్కెల్... ఆలోచించిచెప్పు"

"ఇరవైకి పైగా జరిగి వుండొచ్చు సార్". గజపతి సిగరెట్టు వెలిగించి, గట్టిగా దమ్ము లాగేడు. మెదడు నిండా ఆలోచనలు ముసురుకొంటున్నాయి.

"విన్ని దొంగతనాలలో దొంగల్ని పట్టి గలిగేరు మనవాళ్ళు?"

"ఐదో, ఆరో కేసుల్లో దొంగల్ని పట్టుకున్నాంసార్" బదులిచ్చేడు గిరీశం.

"పాత దొంగల లిస్టు తీసుకురా" తెచ్చేడు గిరీశం... జోగులు, వెంకడు, రుద్రయ్య... మొదలైన పేర్లున్నాయి అందులో.

"వీళ్ళంతా వున్నారా వూర్లో? ఈ విషయం ఆగ్రా తీసుకొనిరా" అంటూ గిరీశంను పంపించి, ఆలోచనలో మునిగి పోయాడు గజపతి. దొంగతనం జరిగిన ప్రదేశం పరిశీలిస్తే, నేర్పుగలవ్యక్తి పనే అనిపిస్తుంది. క్రొత్తవాడు అంత సాహసం చేయలేడు. సాహుకారు వూర్లో లేనట్టు ముందే తెలిసి వుండాలి. నిన్నటి దినం క్రొత్తవాడెవరూ వూర్లోకి వచ్చినట్టులేదు. కాబట్టి యిది వూరి వాడి పనే అయివుం డాలి. పాత దొంగల్లో ఎవడో ఈ పని చేసి వుండాలి

గిరీశం తెసుకొచ్చిన వివరాలు బట్టి అందరూ వూరిలోనే వున్నారు గాని రుద్రయ్య మాత్రం ఎక్కడికో వెళ్ళేడు

రుద్రయ్య వూర్లో లేడు. ఎందుకు లేడు? ఎక్కడికి వెళ్ళేడు. బహుశా అతడే దొంగేనా!

"గిరీ" గర్జించేడు గజపతి

"యస్సార్" వణుకుతూ నిలబడ్డాడు గిరీశం.

"చుట్టుపట్ల వూర్లన్నీ వెతికి రుద్రి గాడిని తీసుకురా" కరినంగా వుంది టైగర్ గొంతు.

"యస్సార్" గొణుక్కున్నాడు గిరీశం.

* * *

"దండాలు బాబూ పిలిపినారటా" అంటూ గేటు దగ్గర నిలబడ్డాడు రుద్రయ్య. బక్కగా వున్నాడు చిరిగిన బనీను, గావంచా కట్టుకొని వున్నాడు. జుట్టు రేగి వుంది. కళ్ళు లోతుకుపోయి వున్నాయి. నడి వయసులో వున్నాడు.

"లోపలికి రా. నీ కోసమే చూస్తున్నా" అంటూ మొలకున్న చైనుబెల్టును తడుము కొని నిలబడ్డాడు గజపతి. రుద్రయ్య లోనికి వచ్చేడు.

"నిన్న వూర్లో లేవుకదా. ఎక్కడికి వెళ్ళేవు?" ప్రశ్నించేడు గజపతి.

"ఏడ్డు అమ్మకానికి సంతకు పోయినా దొరా" బెదురుతూ బదులు పలికేడు.

"ఆహా! ఏంత కమ్మినావు?"

"రెండొంద లొచ్చినాయి దొరా. ముసి లెద్దులు. పనికి పనికిరావు. ఏంతకొస్తే అంతే సాలని అమ్మిసారేసినా."

"ఆహా! మొన్న రాత్రి నువ్వెక్కడు న్నావు?" గతుక్కుమన్నాడు రుద్రయ్య.

"యింట్లోనేవున్నా దొరా" బదులిచ్చేడు.

"సాహుకారు యింట దూరిందీ నువ్వేనట" వ్యంగ్యంగా పలికేడు గజపతి.

"నీ కాళ్ళొక్కాదొరా. నేనేకర్మ ఎరగ"

"ఎరగనా?... నీకెలా గెరికొద్ది?... నాలుగంటిస్తే అన్నీ చెప్పటం నడవాయి."

"దండం దొరా! నేను దొంగతనం సెయ్యనేదు"

చైనుబెల్టు రుద్రయ్య శరీరం మీద నృత్యం చేసింది - ఏడు వాతలు దేరింది. గజపతి కళ్ళు నిప్పులు కురుస్తున్నై. రుద్రయ్య శరీరం వణుకుతుంది.

"దొరా... దొరా... దండం దొరా... నే నెరగ దొరా...నే నెరగ..."

"ఈస్కెల్ నువ్వెరగవని దొంగతనం. ఇలా నే ప్రాణం తీస్తాను. నిజంచెప్పు..." గర్జించేడు గజపతి. చైనుబెల్టు రుద్రయ్య మీది కురికింది.

"నేనేదొరా నేనేదొరా..." రుద్రయ్య అంగీకరించేడు. చైనుబెల్టు శాంతించింది. గజపతి ముఖంలో విజయగర్వం తొణికిస లాడింది.

* * *

యాభై ఆయిదేళ్ళ వయసు వూరి కావడంతో రిటైర్ అవ్వడం ఆర్థరువచ్చింది గజపతికి. రుద్రయ్య కేసుని కోర్టుకెక్కించేడు.

పనుందో! తుదిపావళికి పువ్వులు కొలుస్తున్నాం అని అల్లుళ్ళం దరికి కనేను - మేం అందరూ అంటూ ఒక్క అల్లుడూ రాలేదు



మన్నికకు ప్రసిద్ధిచెందినవి

అశోకా పెన్స్ & బాల్ పెన్సు

REGD. No 16366

అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి

అశోకా పెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)

జానిక్ లోషన్

గజ్జి, తామరకు పేటెంటు మందు
అన్ని పావులలోను దొరకును

చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది

చర్మవైద్యులు మరియు
సౌందర్యసలహాదారులచే
అమోదించబడింది

అందంగా, తెల్లగా కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్ణాన్ని పొందండి ఫ్లారోఫోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పై పై పొరను తగిగిస్తాయి శుభ్రపరుస్తుంది చర్మపోషకం మరియు జూనిక్, ఫ్లారోఫోన్ మొటిమలకి, ముడుతలు, మచ్చలను పాఛీచేసి ఆరిపోయిన చర్మాన్ని కీన్యయావం కలిపిస్తుంది.

ఫ్లారోఫోన్

కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్
హైజనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్ట్ బాక్స్ 1192 బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టులు & దుకాణాలలో లభిస్తుంది

National 259-Tel

పులివన్నె మేక

అదే అతడి ఆఖరి కేసు. రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షగాని, వెయ్యి రూపాయిల జరీమానాగాని కట్టాలని శిక్ష విధించి కోర్టు రుద్రయ్యకు. సాహూకారు పోగొట్టుకున్న వస్తువులు తిరిగి అందజేయబడినై.

టైగర్ గజపతి అభిమానులు సభను ఏర్పాటు చేసి, అతని సేవలను ప్రశంసించేరు పూలదండలతో అలంకరించి సత్కరించేరు.

* * *

స్వగ్రామానికి చేరుకోవాలనే వుద్దేశంతో సామానులు సర్దుతున్నాడు గజపతి అవనికి సహాయపడుతూ పోలీసులంతా గడబిడగా వున్నారు. సూట్ కేస్‌లు సర్దుకుంటున్న గజపతి చెవిలో ఎవరిదో స్త్రీ రోదనపడింది ఎవరో ఒకామె ఏడ్చుకుంటూ ఏది వెంబడి పడవడం గమనించేడు.

"ఒరే గిరీ" పిలిచేడు.

"యస్సార్" అంటూ ముందు నిలబడ్డాడు గిరీశం.

"ఎవ్వరామె? ఎందు కేడుస్తుంది?"

"ఏమోసర్"

"యిలాపిలు"

"యస్సార్" అంటూ గిరీశం అటుగా వెళ్ళి ఆమెను పిలుచుకొచ్చేడు. అస్థిపంజరానికి చర్మం అంటించి నట్టుంది ఆమె ఆకారం. చిరిగిన చీర కట్టుకుంది. తైల సంస్కారం లేక జుట్టు పీచులా వుంది. కళ్ళు లోతుకుపోయి వున్నై. కాళ్ళుచేతులు వణుకుతున్నై మూడేళ్ల అబ్బాయి వి ఎత్తుకొనివుంది. ఆ అబ్బాయి శరీరం మీద బట్టలు లేవు. ముక్కు కారుతుంది. తల రేగిపోయి వుంది. మురికితో శరీరమంతా నల్లగా వుంది. బక్కగా ఎముకల గూడులా వున్నాడు.

"ఏమైంది? ఎందుకలా ఏడుస్తున్నావు?" ప్రశ్నించేడు గజపతి.

"....." ఆమె రోదన ఎక్కువైంది. ఎదురుగా ఎన్నై వుండడం వలన ఆమె భయంతో వణికిపోతుంది.

"చెప్పవేం?" గద్దించేడు గజపతి

"నీ కాల్మొక్కా, ఏంలేదు దొరా"

"మరెందు కేడుస్తున్నావు?"

"ఆడికి జైలు పేసిండు దొరా"

"ఎవరు నువ్వు?"

"రుద్రిగాడి ఆడదాని."

"ఆహా..." తల వంకించేడు గజపతి "తప్పుచేసి జైలు కెళ్లేడు దానికి ఏడుపెందుకు? రెండేళ్ళలో తిరిగి రానే వస్తాడు కదా."

"నీ కాల్మొక్కా దొరా! నే నెట్టా బతికేది? నా ఆరుగురు పిల్లల్ని ఎలా పోసించుకొనేది? ఒక్కరూ చేతి కందక పోయిరి .."

దుఃఖంతో మాటలు పెగలలేదు. గజపతి నిశ్చేష్టుడయ్యాడు... తప్పుకరిది... శిక్ష వేరొకరిది.

"దొరా... నీ కాల్మొక్కా. ఆడిని యిడిపించు దొరా... నాకు గుండె జబ్బు చయిటి ఆ మాయదారి జబ్బు ఐదేళ్ళ నుండి పన్ను సంపుక తింటంది గుండెల నొప్పి అప్పుడప్పుడు రగతం కారుతుంటది నోటినుండి... నే నెక్కువ రోజులు బతకను దొరా... నేను సస్తే నా పిల్లల గతేం కావాల? దిక్కులేనోలం... అంతా సిన్న సిన్న సీమల ముంద .. అడుక్కుతినే తెలివైనా లేదు దొరా... ఆకలికి అలంతా మల మల మాడి సత్తారు దొరా .."

గజపతి కళ్ళు తిరుగుతున్నై. అతని కళ్ళ ముందు న్యాయం జైలు జరీమానా ..

ద్వయానుసంధానం

— డాక్టర్ దాశరథి

కలం మీద
కాగితం మీద
కలగ లేదు నమస్కారం

నాల్క మీద
గుండె మీద
నా కెంతో విశ్వాసం

గుండె మండతుంది
నాల్క పల్కుతుంది

అనుభూతికి గుండె
అభివ్యక్తికి నాల్క;
మనిషికీ మనిషికీ
కావలసింది ఈ రెండే!



దీపావళి బహుమతి కథ

ఆకలి... దొంగతనం... క్షయ... చావు... రాక్షస వేషాలలో విలబడినై; ఆమె చెప్పకు పోతుంది.

"దేవుడి తోడు దొరా. మూడరోజులైనా కెవరికీ తిండి లేదు.. పిల్లలు ఆకలితో అలమటించి పోతున్నారు. నాకు కూలి పేసే శక్తి లేదు దొరా... ఆ దేవుడు నా బలం గుంజేసిండు కొంచెం పని పేస్తే నా కళ్ళు తిరుగుతై. గుండెలనొప్పి లేస్తది. నోటంట రగతం వడతది."

కళ్ళు మూసుకున్నాడు గజపతి. "ఫో బైటకి" గర్జించేడు ఆమె గతుక్కుమంది. గిరీశం ఏ టెన్షన్‌లో నిలబడ్డాడు. గజపతి ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నాడు. ఆమె గుండెలో నొప్పి ఎక్కువైనట్లుంది. బాధతో వడుస్తుంది నోటి వెంబడి రక్తం వస్తున్నట్లుంది. తూలుకుంటూ వెళ్ళిపోయింది.

* * *

స్టేషన్ చిన్నది కావడంచేత, ఎక్కువమంది పాసింజర్లు లేరు. గజపతి సామాన్లతో సహా స్టేషనుకు చేరేడు అతడిని రైలెక్కించడానికి గిరీశం వచ్చేడు

చుట్టూ పరికించేడు గజపతి. ఒక మూలగ ముగ్గురు ప్రయాణికులు కునికి పాట్లు పడుతున్నారు. మెట్ల క్రింద నీడలో బిచ్చగాళ్ళు అడుక్కు తెచ్చుకున్నది తింటున్నారు. మధ్యమధ్య కొట్టాడుకుంటున్నారు. కిళ్ళీబడ్డీ వీరయ్య బేరం లేక బూగలు తోలుకుంటున్నాడు స్టేషంతా వారి వారి పనుల్లో బిజీగా వున్నారు. బుకింగ్ విండో దగ్గర టిక్కట్ల కోసం వలుగురైదుగురు నిలబడి వున్నారు. గూడ్సు బండొకటి పెద్ద శబ్దం చేసుకుంటూ వచ్చి నిలబడింది. ఒక బెంచి మీద కూర్చున్నాడు గజపతి.

"గిరి" పిలిచేడు.

"యస్సార్" ముందు నిలబడ్డాడు గిరీశం.

"కూర్చో" జాగా చూపేడు.

"వర్వాలేదు సార్" ఎదురుగా నిలబడ్డాడు విధేయతతో.

"నేను చాలా కలినుడను కదూ."

"యస్సార్... కాదుసార్"

"నువ్వు కాదన్నా నాకు తెలుసు గిరీ... నేను కరినుడనే నేను చేసే ప్రతీ చర్య వెనుకా ఎన్నో జీవితాలు బలి అయినై."

కళ్ళు మూసుకున్నాడు. అతని కళ్ళ వెంబడి నీళ్ళు. అతని మనసులో రుద్రయ్య భార్య, క్షయ, రక్తం... ఆకలి...

"గిరీ" అరిచేడు గజపతి.

"యస్సార్."

"ఐదు నిముషాల్లో మన కష్టడీలో వున్న రుద్రయ్యను నా ముందు నిలపాలి."

"సార్..."

"గో ఔట్ ఫస్టు."

"యస్సార్."

* * *

"ఏరా దొంగ గాడిదా... ఒంటితీట వదిలిందా?" పలకరించేడు గజపతి, తనముందు బేడీలతో నిలబడ్డ రుద్రయ్యను

"చిత్తం దొరా" తన ఎక్కడకు తీసుకొచ్చిన కారణం తెలీక అయోమయంగా అన్నాడు రుద్రయ్య.

"మక్కిలిరగొట్టితే చిత్తం గిత్తం వొదుల్తది" గతుక్కుపడ్డాడు రుద్రయ్య.

"దండం దొరా.. కొట్టకు"

"ఇక ముందు దొంగతనం చెయ్యనని నీ పిల్లల సాక్షిగా ప్రమాణం చేయరా."

"నా పిల్లలమీద ప్రమాణం దొరా... ఇక దొంగతనం పేస్తే నా పిల్లల్ని సంపుకు తిన్నట్టే."

"ఇక పో ... ఈ వెయ్యి రూపాయిలు తీసుకో... జరీమానా కట్టు."

ట్రైను వచ్చింది పాసింజర్లంతా నిలబడ్డారు. బేగ్ తెరిచి వెయ్యి రూపాయిలు తీసి రుద్రయ్య కివ్వబోయాడు గజపతి.

"సార్" గిరీశం అన్నాడు ఆశ్చర్యంగా.

"షటప్"

"యస్సార్"

రుద్రయ్య ఆశ్చర్యంగా "బా బా" అన్నాడు.

"పస్కోరా గాడిదా?" గర్జించేడు టైగర్. వణుకుతూ అందుకున్నాడు రుద్రయ్య ట్రైను కదిలింది "నే వెళ్తున్నా. ఆ డబ్బు నా కష్టార్జితం. దానికి తగిన విలువ నివ్వడం యివ్వక పోవడం నీ చేతుల్లో వుంది నీవు దొంగతనాలు మానేస్తే నా కష్టార్జితానికి విలువ నిచ్చినట్టే" అంటూ రైలు ఎక్కేడు గజపతి. రైలు వేగాన్ని పుంజుకుంది చేతులూపుతూ ప్లాట్‌ఫారం మీద నిలబడ్డ గిరీశం, రుద్రయ్యల హృదయాల్ని ఒక పులి వన్నె మేక ఆక్రమించుకుంది.